GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : గురువారం- డిసెంబర్ 28-2023 పేజీలు : 3

సింగరేణిలో ఐఎన్‌టీయుసి ఘన విజయం

-కొత్త గూడెం లో మూడవ స్థానం కు ఏఐటీయుసి

టి మీడియా, డిసెంబర్ 27, సింగరేణి ప్రతినిధి : అత్యంత ప్రతిష్టత్మకంగా జరిగిన సింగరేణి ఎన్ని కల్లో కాంగ్రెస్ అనుబంద సంస్థ ఐ ఎన్ టి యి సి మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది. సీపీఐ ఏం ఎల్ ఏ గెలుపొందిన కొత్త గూడెం తో పాటు ఇల్లందు లోను ఐ ఎన్ టి యూసి విజయం సాధించింది. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రచారం లో పాల్గొన్నారు. రాత్రి 10.30 గంట ల వరకు అందిన సమాచారం మేరకు కాంగ్రెస్ అనుబంధ యూనియన్ మెజర్టీ లో ఉంది. అత్యధికంగా 9 వేలు ఉన్న శ్రీరామ్ పూర్ లో కూడా కాంగ్రెస్ అనుబంద యూనియన్ మెజారిటీ ఉన్నట్లు తెలిసింది.

'భారత్ న్యాయ్ యాత్ర ' చేపట్టనున్న రాహుల్ గాంధీ

టీ మీడియా, డిసెంబర్ 27, న్యూఢిల్లీ :

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరో సారి 'భారత్ న్యారు యాత్ర 'కు సిద్ధమయ్యారు. జనవరి 14 నుండి 'మణిపూర్ టు ముంబయి' వరకు 6,200 కిలోమీటర్లు రాహుల్ గాంధీ పర్యటన చేపట్టనున్నట్లు బుధవారం సంబంధిత వర్గాలు ప్రకటించాయి. ఇటీవల కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సారి దేశంలోని తూర్పు నుంచి పశ్చిమ ప్రాంతం వరకు 'భారత్ న్యాయ యాత్ర చేపట్టనున్నటు తెలిపింది. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి మార్చి 20వ తేదీ వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. మణిపూర్ నుండి ముంబయి వరకు మొత్తం 6,200 కి.మీ మేర దీనిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మణిపూర్ నుండి మొదలయ్యే ఈ న్యాయ యాత్ర.. నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార?ండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా మహారాష్ట్రకు చేరనుంది. ఈసారి మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల్లో రాహుల్ యాత్ర జరగనుంది.

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత అధికారులదే

- అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే సార్థకత- మంత్రి దామోదర రాజనర్సింహ

నేటి నుంచి ప్రజా పాలన

5 గ్యారెంటీలకు ఒకే దరఖాస్తు

టీ మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్ :

ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం.. ఈ నెల 28 నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోంది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు నమూనాలను సిద్ధం చేసింది. మహాలక్ష్మీ పథకంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అమలు చేసిన తెలంగాణ ప్రభుత్వం.. మిగతా గ్యారంటీల అమలు ప్రక్రియ కోసం దరఖాస్తులను స్వీకరించనుంది.

మహాలక్ష్మీ పథకం : ఒక్క దరఖాస్తులోనే ఆరు గ్యారంటీలకు సంబంధించిన కాలమ్‌లు ఉండేలా ప్లాన్ చేసింది. అందరికీ సులభంగా అర్థమయ్యేలా ఈ దరఖాస్తును రూపొందించారు. మహాలక్ష్మీ పథకంలో ప్రతి నెల రూ. 2500 ఆర్థిక సహాయం అనే కాలమ్ ఉంది. ఈ పథకం కావాలనుకునే వారు.. పక్కన ఉన్న బాక్స్‌లో టిక్ చేస్తే సరిపోతుంది. ఇక అందులోనూ రూ. 500లకు గ్యాస్ సిలిండర్ ఆప్షన్ ఉంది. ఈ పథకం పొందాలనుకునే వాళ్లు ఇక్కడి టిక్ చేయడంతోపాటు గ్యాస్ కనెక్షన్ నంబర్, సరఫరా చేస్తున్న కంపెనీ పేరు, సంవత్సరానికి వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ల సంఖ్యను నమోదు చేయాల్సి ఉంటుంది.

రైతు భరోసా: ఇక రైతు భరోసా పథకం పొందాలనుకునే వాళ్లు ఇందులో పలు కాలమ్‌లను టిక్ చేయాల్సి ఉంటుంది. ఇందులో రైతు, కౌలు రైతు, పట్టాదారు పాసు పుస్తకం నంబర్లు, సాగు చేస్తున్న భూమి వివరాలు నమోదు చేయాలి. ఇక ఏటా రూ. 12000 కావాలనుకునే వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ కార్డు నెంబర్ ఇవ్వాల్సి ఉంటుంది.

ఇందిరమ్మ ఇళ్లు: ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకం కావాలనుకునే వారు కూడా ఈ దరఖాస్తులోనే వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో అమరవీరులు, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలానికి సంబంధించిన కాలమ్ కూడా ఉంది. అయితే అమరవీరులు, ఉద్యమకారులకు సంబంధించిన వివరాలు ఇందులో నమోదు చేయాలి. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వివరాలు కూడా ఇందులో పొందుపర్చాల్సి ఉంటుంది.

గృహజ్యోతి: గృహజ్యోతి పథకం కింది నెలకు ఉచిత విద్యుత్ కావాలనుకునే వాళ్లు ఇందులో ఉన్న కాలమ్‌లో వివరాలు నమోదు చేయాలి. వారి గృహ వినియోగ విద్యుత్ మీటర్ కనెక్షన్ సంఖ్యను తెలిపాల్సి ఉంటుంది.

చేయూత: చేయూత పథకం కింద నెలకు రూ. 4000 కావాలనుకునే వారు రూ. 6000 పొందాలనుకునే దివ్యాంగులు కూడా చేయూత పథకం కింద ఉండే కాలమ్‌లలో వివరాలు నమోదు చేయాలి. ఇందులో అనేక ఆప్షన్లు ఇచ్చారు. లబ్దిదారులు ఏ కోటాలో చేయూత పథకం పొందాలనే అంశాన్ని తెలియజేయాలి. ఇప్పటికే ఫించన్ తీసుకుంటున్న వాళ్లు దీనికి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

ఏయే పత్రాలు కావాలి? ఇక ఈ దరఖాస్తులో వివరాలు పొందుపర్చిన వారంతా దీనికి ఆధార్ కార్డ్ జిరాక్స్‌తో పాటు తెల్లరేషన్ కార్డ్ ప్రతిని జతచేయాలి.

రశీదు: ఈ దరఖాస్తును తీసుకునే అధికారులు.. ఇందుకు సంబంధించిన రశీదును కూడా అందిస్తారు.

మంత్రి పొంగులేటి ఏమన్నారంటే.. ఈ ఆరు గ్యారంటీల స్కీమ్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 28నుంచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చెప్పిన ఆయన.. అన్ని గ్రామాల్లో అవసరమైన అప్లికేషన్లను ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలుకు రేషన్ కార్డును అర్హతను ప్రామాణికంగా నిర్దేశించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

తెలంగాణలో చలి తీవ్రత అధికం

వాతావరణ శాఖ

టీ మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్:

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఉత్తరాది నుంచి తెలంగాణలోకి బలమైన గాలులు వీస్తున్నాయని, దీంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మరో రెండ్రోజుల పాటు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు తెలిపారు. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని పేర్కొన్నారు. జనవరి ఒకటో తేదీ తర్వాత చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.మరో వైపు హైదరాబాద్ శివారులో చలిపులి పంజా విసురుతోంది. ఉదయం పూట బయటకు రావాలంటేనే ప్రజలు జంకుతున్నారు. చలి తీవ్రత పెరగటంతో చిన్నారుల్లో న్యూమోనియా సహా పలు రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి గవదబిళ్లల సమస్యలతో చిన్నారులు భారీగా ఆసుపత్రుల్లో చేరుతున్నారని చెప్పారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం..

ఐదుగురు అమలాపురం వాసులు మృతి

టీ మీడియా, డిసెంబర్ 27, టెక్సాస్ :

అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అమలాపురం ప్రాంతానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. ఈ ఐదుగురు ఒకే కుటుంబానికి చెందిన వారని అమెరికా పోలీసులు తేల్చారు. టెక్సాస్ హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులను ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ బంధువులుగా గుర్తించారు. పొన్నాడ నాగేశ్వర్ రావు, భార్య సీతామహాలక్ష్మి, కుమార్తె నవీన గంగ, మనుమడు, మనుమరాలు మృతి చెందారు. పొన్నాడ నాగేశ్వర్ రావు అల్లుడు లోకేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. నాగేశ్వర్ రావు పొన్నాడ సతీష్ చిన్నాన్న అని తెలిసింది.

ఆరు గ్యారంటీల దరఖాస్తు పత్రాన్ని ఆవిష్కరించిన

సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి

టీ మీడియా, డిసెంబరు 27, హైదరాబాద్:

గత పదేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు ఎంత దూరంగా ఉందో ప్రజావాణి చూస్తే అర్థమవుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తు పత్రాన్ని బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు ఆవిష్కరించారు. లోగోను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి, పొంగుటలేటి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంత కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ప్రజా పాలన పేరిట విడుదల చేసిన ఈ దరఖాస్తు ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తాం. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తెలంగాణ ప్రజలకు ఇచ్చింది. ప్రజలకు పదేళ్లుగా ప్రభుత్వం అందుబాటులో లేదు. ప్రజావాణికి వస్తున్న స్పందనే ఆ విషయం చెబుతోంది. ప్రజావాణిలో అన్ని సమస్యల్ని పరిష్కరిస్తాం. ప్రజలను ప్రభుత్వం వద్దకు రప్పించడం కాదు.. ప్రభుత్వమే ప్రజల వద్దకు తీసుకెళ్లమే ప్రజా పాలన ఉద్దేశం. రేపటి నుంచి జనవరి ఆరో తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందిస్తాం. నిస్సహాయులకు సహాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుంది అని ప్రజలను ఉద్దేశించి చెప్పారు. ప్రభుత్వం, అధికారులకు దగ్గరైనప్పుడు సమస్యలు పరిష్కారం అవుతాయి. గ్రామసభల్లో దరఖాస్తు పత్రాలు అందుబాటులో ఉంటాయి. అర్హులైన ప్రతీ ఒక్కరికి గ్యారంటీలను అందిస్తాం. మారుమూల పల్లెకూ సంక్షేమ పథకాలు అందాలన్నదే మా లక్ష్యం. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుంది. ప్రతీ మండలంలో రెండు గ్రూపులు ఏర్పాటు చేస్తాం. మహిళలకు, పురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఒక గ్రూపునకు ఎండీఓ, మరో గ్రూప్‌నకు ఎంఆర్‌ఓ బాధ్యత వహిస్తారు. ఎవరి కోసం ఎదురు చూడకండి.. ఎవరి దగ్గరకు వెళ్లకండి అని స్పష్టం చేశారు.

సమన్వయంతో ప్రజాపాలనను

విజయవంతం చేయాలి

మంత్రి సీతక్క

టీ మీడియా, డిసెంబర్ 27, ఆదిలాబాద్ :

ప్రజా పాలన కార్యక్రమానికి అన్ని చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా గ్రామాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా పాలనపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారుల సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఆధార్ రేషన్ కార్డుతో పాటు ఒక ఫోటోను జతపరిచి దరఖాస్తు ఫారాన్ని అధికారులకు అందజేయాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రభుత్వ పథకాలను విజయవంతంగా అమలు చేయాలన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో పోడు భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఇంచార్జీల మార్పులపై సీఎం జగన్ కసరత్తు

- **ఎమ్మెల్యే గోపిరెడ్డి వ్యతిరేక వర్గం ఆందోళన**

టీ మీడియా, డిసెంబర్ 27, తాడేపల్లి :

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి పలువురు ఎమ్మెల్యేలకు పిలుపు రావడంతో నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగుతుంది. ఇప్పటికే సీఎం క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యేలు కరణం ధర్మ శ్రీ, గొల్ల బాబూరావు, బియ్యపు మధుసూధన్, కదిరి, పెనుగొండ, రాజాం ఎమ్మెల్యేలు క్యూ కట్టారు. వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం ముందు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి వ్యతిరేక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎమ్మెల్యే వద్దు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రకాశం జిల్లా నేతలకు బుజ్జగింపుల పర్వం కొనసాగుతుంది. జిల్లా నేతలు, పలువురు కొత్త, పాత ఇంఛార్జ్ లతో సైతం విజయసాయిరెడ్డి సమావేశం అయ్యారు. సమన్వయం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి గొడవలు మామూలే అంటున్న పార్టీ పెద్దలు తెలిపారు. ఆ మాత్రం పోటీ, ఆందోళనలు లేకపోతే పార్టీ ఎత్తిపోయినట్లు అని కీలక సజ్జల రామకఅష్టారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.సీఎం కార్యాలయానికి వచ్చిన విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఏలూరు జిల్లా దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, మంత్రి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారు. ఇక, సీటు మార్పు విషయంపై ముఖ్య నేతలు, సీఎంఓ అధికారి ధనుంజయరెడ్డిని ఎమ్మెల్యేలు కలుస్తున్నారు. మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని పలువురు ఎమ్మెల్యేలు కోరుతున్నారు. ఎమ్మెల్యేల గ్రాఫ్ వివరించి, సీట్ల మార్పుపై వారితో వైసీపీ ముఖ్య నేతలు చర్చిస్తున్నారు.

వైసీపీకి ఎమ్మెల్సీ

రాజీనామా : జనసేన లో చేరిక

టీ మీడియా, డిసెంబర్ 27, అమరావతి :

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ముఖ్యంగా అధికార వైసీపీలో ఇన్‌చార్జిలు, సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పిడి ఆ పార్టీ నాయకుల్లో గందరగోళ పరిస్థితి నెలకొంటుంది. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కొందరు సిట్టింగ్‌లకు నో ఛాన్స్ అని బాహాటంగానే ప్రకటించడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు పార్టీ నుంచి తప్పుకుని ఇతర పార్టీల వైపు దృష్టిని సారిస్తున్నారు. తాజాగా వైసీపీ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ బుధవారం జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వంశీ కృష్ణయాదవ్ మాట్లాడుతూ వైసీపీలోని కొన్ని శక్తుల కారణంగా ఆ పార్టీకి రాజీనామా చేశానని వెల్లడించారు. వైసీపీ నుంచి మరికొన్ని చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు.

అధైర్యపడొద్దు.. ఏ కష్టమొచ్చినా గంటలో మీ ముందుంటా

- ఎమ్మెల్యే హరీశ్ రావు

టీ మీడియా, డిసెంబర్ 27, మెదక్ : మెదక్‌లో బీఆర్ఎస్ ఓటమి చెందడం దురదృష్టరమని, తక్కువ మెజార్టీతోనే మెక్‌లో ఓడిపోయామని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మెదక్ పట్టణంలోని వైస్రాయ్ గార్డెన్స్‌లో మెదక్, హవేలీ ఘనపూర్ మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మంత్రి మాట్లాడారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఆరు స్థానాలు గెలిచాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో నేను వచ్చి పనిచేసి గెలిపిస్తానని హామీనిచ్చారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు. కృతజ్ఞతలు చెప్పాలనే సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ 20 గంటల కరెంట్ ఇచ్చిందని అసెంబ్లీలో కాంగ్రెస్ వాళ్లే చెప్పారు. హైదరాబాద్‌కు గోదావరి నీళ్లు తెచ్చి మెదక్ జిల్లాకు సింగూరు జలాలు ఇచ్చామన్నారు. ఎప్పుడైనా కాంగ్రెసోళ్లు చెక్ డ్యామ్‌లు కట్టారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కాళేశ్వరం, కొండపోచమ్మల ద్వారా సాగునీరు ఇచ్చిందన్నారు. కేసీఆర్ అంటే నమ్మకం..బీఆర్ఎస్ అంటే విశ్వాసం . కరోనా వచ్చినా రైతులకు రైతుబంధు వేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఏ ప్రభుత్వ పథకం ఆగలేదన్నారు. రైతు బీమా దండగ అని అసెంబ్లీలో కాంగ్రెసోళ్లు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెసోళ్లు అసెంబ్లీలో అన్నీ జుటా మాటలు మాట్లాడారని మండిపడ్డారు. తెలంగాణ కోసం నేను మెదక్ జైల్లో మూడు రోజులున్న. తెలంగాణతో బీఆర్ఎస్ ది పేగుబంధమని పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో మన సత్తా ఏందో చూపిద్దాం. మెదక్ ఎంపీ గెలవడం పక్కా ఎవరు అధైర్య పడద్దు..భవిష్యత్ మనదేనన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ వార్తలతో బీఆర్ఎస్ పై దుష్ప్రచారం చేస్తున్నారు. మీకు ఏ కష్టమొచ్చినా గంటలో మీ ముందుంటా. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా క్షేత్రంలో కొట్లాడుదామన్నారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టులు జగన్ నియంతృత్వానికి నిదర్శనం

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

టీ మీడియా, డిసెంబర్ 27, అమరావతి:

అంగన్వాడీల అక్రమ అరెస్టులు జగన్ నియంతృత్వానికి నిదర్శనమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 15 రోజులుగా తమ న్యాయబద్ధమైన డిమాండ్లపై పోరాడుతున్న అంగన్వాడీల సమస్యల పరిష్కారంపై వైసీపీ ప్రభుత్వం కొంచెం కూడా శ్రద్ధ పెట్టలేదన్నారు. వేతనాలు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత వంటి పలు అంశాలను కోరుకున్న అంగన్వాడీలపై కర్కశత్వాన్ని ప్రదర్శించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీలపై జగన్ రెడ్డి ఉక్కుపాదం మోపడం నిరంకుశత్వమే అని టీడీపీ నేత అన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతూ తమ డిమాండ్లపై ప్రజాప్రతినిధుల ఇళ్లకు వెళ్లి వినతిపత్రం ఇచ్చే స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అంగన్వాడీలకు లేవా? అని ప్రశ్నించారు. విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన తెలిపేందుకు ఏర్పాటు చేసుకున్న శిబిరాన్ని అడ్డగోలుగా పీకేసి, అంగన్వాడీలను అక్రమంగా ఈడ్చుకుంటూ బస్సుల్లో పడేసి అరెస్టు చేయడం జగన్ నియంతత్వానికి నిదర్శనమన్నారు. అంగన్వాడీ సోదరీమణుల న్యాయబద్ధమైన పోరాటానికి టీడీపీ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అంగన్వాడీ సోదరీమణుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని లోకేష్ డిమాండ్ చేశారు.

ఎంఫిల్ డిగ్రీకి గుర్తింపు లేదు : యుజిసి

టీ మీడియా, డిసెంబర్ 27, న్యూఢిల్లీ :

ఎంఫిల్ డిగ్రీకి గుర్తింపులేదని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) బుధవారం పేర్కొంది. విద్యార్థులు ఈ డిగ్రీలో అడ్మిషన్‌లు తీసుకోవద్దని సూచించింది. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంఫిల్ అడ్మిషన్‌లు నిలిపివేయాలని అన్ని యూనివర్సిటీలను యుజిసి సెక్రటరీ మనీష్ జోషి ఆదేశించారు. ఎంఫిల్ అడ్మిషన్ కోసం పలు యూనివర్సిటీలు దరఖాస్తులు కోరుతున్నట్లు తమ దఅష్టికి వచ్చిందని, ఎంఫిల్ అనేది గుర్తింపు పొందిన డిగ్రీ కాదని పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్‌ను ఉన్నతవిద్యా సంస్థలు అందించరాదంటూ యుజిసి నిబంధనలు -2022 రెగ్యులేషన్ నెంబర్ 14 స్పష్టంగా చెబుతోందని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఎంఫిల్‌లో ప్రవేశాల ప్రక్రియను నిలిపివేసే చర్యలు చేపట్టాలని యూనివర్సిటీ అధికారులను ఆదేశిస్తున్నట్లు తెలిపింది.

'వటపత్రసాయి' అలంకారంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు దర్శనం

టీ మీడియా, డిసెంబర్ 27, యాదాద్రి :

శ్రీ స్వయంభూ పంచనారసింహ క్షేత్రముగా విరాజిల్లుతున్న యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం స్వామివారు 'వటపత్రసాయి' అలంకారంలో ఆలయ తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారు ప్రళయకాలములో పరమాత్మ బాలముకుందుడిగా మర్రి ఆకుపై పాలకడలిలో పవళించిన తీరు అపూర్వ ఘట్టమని అర్చకులు వెల్లడించారు. సాయంత్రం స్వామిని వైకుంఠనాథుడు అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం. రామకృష్ణరావు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

టీ మీడియా, డిసెంబర్ 27, మహానంది:

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైనట్లు మహానంది ఎస్ ఐ నాగేంద్ర ప్రసాద్ బుధవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మహానంది మండల పరిధిలోని పాలేరు వాగు సమీపంలోని నల్లమల అడవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని, మృతుడు మతిస్థిమితం లేని వ్యక్తిగా పడి ఉన్నాడని తెలిపారు. మృతుడు ఆకలితో మృతి చెంది ఉంటారని అనుమానిస్తున్నారు. ఎవరైనా గుర్తుపట్టి నట్లయితే మహానంది పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

గ్యాస్ సిలిండర్‌లో అమర్చిన ఐఈడీ

- నిర్వీర్యం చేసిన సీఆర్పీఎఫ్ బలగాలు

టీ మీడియా, డిసెంబర్ 27, శ్రీనగర్ :

జమ్మూకశ్మీర్‌లోని లావపురాలో భారీ ఉగ్ర కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. గ్యాస్ సిలిండర్‌లో అమర్చిన ఐఈడీని బలగాలు నిర్వీర్యం చేశాయి. లావపురాలోని పోలీసు చెక్‌పాయింట్ సమీపంలో ఓ అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు బలగాలకు సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతాన్ని బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. అనంతరం రాష్ట్రీయ రైఫిల్స్, సీఆర్పీఎఫ్ బలగాలు కలిసి ఆ అనుమానాస్పద వస్తువును సిలిండర్‌గా గుర్తించారు. దాంట్లో ఐఈడీ ఉన్నట్లు గుర్తించిన బలగాలు, అనంతరం నిర్వీర్యం చేశాయి. గత నెల నవంబర్‌లో 2 కేజీల ఐఈడీని బలగాలు నిర్వీర్యం చేసిన సంగతి తెలిసిందే. జమ్మూలోని నర్వాల్ %--% సిధ్రా హైవేపై ఓ టిఫిన్ బాక్సులో ఐఈడీని ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నదే లక్ష్యం

- మంత్రి ఉత్తమ్

టీ మీడియా, డిసెంబర్ 27, కరీంనగర్:

ఆరు గ్యారంటీలపై హామీ ఇచ్చి ఎన్నికలకు వెళ్లామని.. వాటిని ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాలన్న లక్ష్యంతోనే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులకు ప్రజాపాలనపై నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. "ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరిస్తాం. కొత్త రేషన్ కార్డుల జారీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులన్నీ స్వీకరించాలి.. ఎట్టి పరిస్థితుల్లో తిరస్కరించ వద్దు. లబ్ధిదారుల అర్హత అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం ఇది. వారి ఆశయాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలి. ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీలో భాగంగా వైద్య ఖర్చులను రూ. 10 లక్షలకు పెంచాం. మరో నాలుగు గ్యారంటీల అమలుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. దరఖాస్తుల స్వీకరణ మొక్కుబడిగా కాకుండా అధికారుల్లోనూ మార్పు వచ్చిందని ప్రజలు భావించేలా ఉండాలి. దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా పోలీసులు ప్రజలతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలి. స్వీకరణ ప్రక్రియలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే దళారులు తయారు అవుతారు. పదేళ్ల తర్వాత అవకాశం వచ్చిన దఅష్ట్యా పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది" అని ఉత్తమ్ తెలిపారు.

శ్రీశైలంలో ఘనంగా వార్షిక ఆరుద్ర మహోత్సవం

టీ మీడియా, డిసెంబర్ 27, శ్రీశైలం :

శ్రీశైలంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో వార్షిక ఆరుద్ర మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బుధవారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారు జామున ప్రాతఃకాల పూజల అనంతరం నందివాహన సేవ నిర్వహించారు. క్షేత్రంలో ప్రధాన పురవీధుల్లో నందివాహనంపై స్వామి, అమ్మవార్లు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వార్షిక ఆరుద్ర ఉత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి గణపతిపూజ నిర్వహించారు. ఆ తర్వాత లోక కల్యాణార్థం సంకల్పం పఠించారు. అనంతరం మహన్యాసాన్ని జరిపి లింగోద్భవకాలంలో రుద్రాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పలు ఫలరసాలతో పాటు మల్లికాగుండంలోని జలాలతో శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నాభిషేకం జరిపించి.. పలు రకాల పుష్పాలు, బిల్వదళాలతో స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం వేకువ జామున సుప్రభాత సేవతో స్వామి, అమ్మవార్లను మేల్కొలిపారు. ప్రాతః కాల పూజల అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ముఖ మండపంలో నందివాహనంపై ఉత్తరముఖంగా వేంచేపు చేసి ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం పురవీధుల్లో నందివాహన సేవ నిర్వహించారు. అనంతరం భక్తులను ఆర్జితసేవలు, దర్శనాలకు అనుమతించారు. కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి కొంటు సత్యనారాయణ, ఈవో పెద్దిరాజు పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్ల ధర్నా

- ఏడు నెలలుగా అందని స్టయి ఫండ్

టీ మీడియా, డిసెంబర్ 27,విజయనగరం కోట :

విజయనగరం సర్వజన హాస్పిటల్ జూనియర్ డాక్టర్లు ఈరోజు ఉదయం నుంచి ధర్నాకు దిగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "నేను జాయిన్ అయినప్పుడు ఇక్కడ కొత్త కాలేజీలు పెడుతున్నాం ఇందులో జాయిన్ అయితే గవర్నమెంట్ హాస్పిటల్ లో ప్రభుత్వ పరంగా మీకు అన్ని అవకాశాలు వస్తాయి. స్టయి ఫండ్ కచ్చితంగా ఇస్తామని చెప్పారు. కానీ మేము జాయిన్ అయి 7 నెలలు గడుస్తున్నా ఎటువంటి స్టైఫండ్ రాలేదు. దీనివలన మేము అనేక ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది ఇంటి దగ్గర నుంచి నెల, రెండు నెలలు డబ్బులు తెచ్చుకొని ఖర్చు చేసుకోగలం గాని ఇన్ నేషనల్ అంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ ఏడు నెలలకు గాను ఒక్కొక్క డాక్టర్ కు 1,57,500/-రూపాయలు ఒక్కొక్కరికి రావాల్సి ఉంది. ఎంతెంత డబ్బులు పెట్టుకొని ఉద్యోగాలు చేయాలంటే చాలా ఇబ్బందులుగా ఉంది. జాయిన్ అయినప్పుడు చెప్పింది ఒక మాట ఇప్పుడు ఒకలా జరుగుతుంది అన్నారు. ఇండియన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ తో సమానంగా స్టైఫండ్ ఇస్తామని చెప్పారు ఇవ్వలేదు, మేము సీనియర్స్ డాగ్స్ తో పాటు సమానంగానే డ్యూటీలు నిర్వర్తించడం జరుగుతుంది వారికి సకాలంలో జీతాలు ఇస్తున్నారు. మాకు ఎందుకు ఇవ్వటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా మీరు విదేశాల్లో చదువుకొని వచ్చారు. ఇక్కడ ఎందుకు ఇవ్వాలి అనే విధంగా కూడా మాట్లాడడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో మాకు డ్యూటీలు వేస్తున్నారు అక్కడ ఎటువంటి భోజన సౌకర్యం గాని విశ్రాంతి సౌకర్యాలు గాని ఏర్పాటు చేయలేకపోవడం వలన డ్యూటీలో కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని" వారి ఆవేదన వ్యక్తం చేశారు.

జనవరి 1 అన్ని స్కూళ్లకు, బ్యాంకులకు సెలవు

- తెలంగాణ సర్కార్

టీ మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్ :

న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవడానికి తెలంగాణ రాష్ట్ర సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. డిసెంబర్ 31 రాత్రి 1 గంట వరకు ఈ సెలబ్రేషన్స్ జరుపుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31 రాత్రి ఒంటి గంట వరకు పబ్‌లు, క్లబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్లు, హొటళ్లు తెరచుకునేందుకు అనుమతి ఇచ్చింది. అయితే అందుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛిత సంఘటనలకు పాల్పడకూడదంటూ సూచనలు జారీ చేశారు.

జనవరి 1వ తేదీన పాఠశాలలకు సెలవు..

జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ సర్కార్ పాఠశాలలకు సెలవు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జనవరి 1వ తేదీని సాధారణ సెలవుగా ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి ప్రత్యామ్నాయంగా ఫిబ్రవరి రెండవ శనివారం సెలవును రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. నూతన సంవత్సర వేడుకల కోసం పార్టీలు నిర్వహించేవారు, పబ్‌లు, క్లబ్‌లు, ఇతర పార్టీల నిర్వాహకులకు హైదరాబాద్ పోలీసులు పలు సూచనలు ఇచ్చారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్లు తెలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.

బ్యాంకులకూ సెలవు..

తెలంగాణలో కొత్త సంవత్సరం సందర్భంగా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద బ్యాంకులకు సెలవు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జనవరి 1వ తేదీన సెలవు కాకుండా, జనవరిలో మరో మూడు సెలవులను కూడా రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. వీటన్నింటినీ సాధారణ సెలవుల్లో జాబితా చేశారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

ఈనెల 16,17,18 వ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి %ఖ%/14 హాకీ పోటీలలో బాలికల విభాగంలో మహబూబనగరర్ జిల్లా జట్టు తరపున పాల్గొని నాలుగవ స్థానం సాధించి ఈ టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఈనెల 28 నుంచి జనవరి 1 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు వనపర్తిలోని శ్రీ చైతన్య స్కూల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న %ర్ా% శ్రీవర్షిని ఎంపిక అయిందని పాఠశాల ప్రిన్సిపల్ జవహర్ బాబు, పిఈటీ మదన్, అనిల్ లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..

- మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబరు 27, వనపర్తి బ్యూరో :

సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దత్తాయపల్లి గ్రామం నివాసి అయిన సాతర్ల గోవర్ధన్ (40) కుటుంబాన్ని బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్ముకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు. గోవర్ధన్ మృతికి సంబంధించి ఇతర కారణాలు ఏవైనా ఉన్నా పూర్వాపురాలు పరిశీలించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తామని ఆయన పేర్కొన్నారు. మృతుడు గోవర్ధన్ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, సీనియర్ నాయకులు గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ఉర్దూలోనూ ఉండాలి

- ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

టీ మీడియా, డిసెంబర్ 27, హైదరాబాద్ :

తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఐదు గ్యారెంటీలకు ఒకే దరఖాస్తు స్వీకరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి ప్రజా పాలన గ్యారెంటీ దరఖాస్తును ప్రభుత్వం రూపొందించింది. ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ఉర్దూ భాషలోనూ ఉండాలని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అక్బరుద్దీన్ ఒవైసీ విజ్ఞప్తి చేశారు. ఉర్దూలో అందుబాటులోకి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారిని కోరుతున్నామని తెలిపారు. అందరూ అవకాశాన్ని ఉపయోగించుకుని లబ్ది పొందాలని ఒవైసీ పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా దరఖాస్తులను స్వీకరించాలన్నారు.

గుండె పోటుతో సింగరేణి కార్మికుడు మృతి

టీ మీడియా, డిసెంబర్ 27, మంచిర్యాల బ్యూరో :

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా విధి నిర్వహణలో సింగరేణి కార్మికుడు మృతి విధుల నిర్వహణలో గుండెపోటు రావడంతో సింగరేణి కార్మికుడు మృత్యువాత పడ్డాడు. బుధవారం ఉదయం షిఫ్టులో శ్రీరాంపూర్ ఏరియా వర్క్ షాప్లో విధులు నిర్వహిస్తుండగా విలాసారపు శ్రీనివాస్ (35) అనే జనరల్ మజ్దూర్ సింగరేణి కార్మికునికి గుండెపోటు వచ్చింది. దీంతో అతన్ని ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత పడ్డాడు. గుండెపోటు వచ్చిన అతనికి సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. ఏరియా వర్క్ షాప్ లోని ఆటో గ్యారేజీ మెయిన్ గేటు మూసివేయడంతో ఆటో గ్యారేజీ లోపలి నుంచి వర్క్ షాప్ మెయిన్ గేటు దాకా శ్రీనివాస్ నీ నడిపించుకుంటూ తీసుకురావడంతో ఆలస్యం అయ్యిందని కార్మికులు చెబుతున్నారు. ఆర్కే 6 గని నుండి డిప్యూటేషన్ పై ఏరియా వర్క్ షాప్కి వచ్చి విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన మృత్యువాత పడటంతో వర్క్ షాప్ లో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. గేట్ తాళం బద్దల కొట్టిన కార్మికులు శ్రీనివాస్ మృతితో ఆటో గ్యారేజి మెయిన్ గేట్ బద్దలకొట్టిన కార్మికులు. శ్రీనివాస్ ను ఆటో గ్యారెజీ నుండి వర్క్ షాప్ మెయిన్ గేట్ వరకు నడిపించుకుంటూ తీసుకుపోవడమే కారణం అంటూ ఆందోళన చేశారు. శ్రీరాంపూర్ ఏరియాకు అది పెద్ద వర్క్ షాప్ అవ్వడం తో నిత్యం వందలదిగా కార్మికులు, అధికారులు వస్తు వెళ్తుంటారు. అలాంటి ఈ వర్క్ షాప్ లోనే ఇలా ఉంటే సగటు గనులలో పరిస్థితి ఇంకా ఇలా ఎలా ఉంటుందోననే ఆందోళన కార్మికుల్లో వ్యక్తమవుతున్నది

మంథని కి బస్సు సౌకర్యం లేక ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు

టీ మీడియా, డిసెంబర్ 27, పెద్దపల్లి బ్యూరో :

కాల్వ శ్రీరాంపూర్ జమ్మికుంట మంథని బస్సును మళ్ళీ పునరుద్ధరించాలని వివిధ గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. గతంలో మంథని, ఓడేడు మీదుగా జమ్మికుంట కు బస్సు ఉండేదని, గత కొన్ని రోజుల నుండి ఈ బస్సును నిలిపివేయడంతో మంతని లో ని పుణ్యక్షేత్రాలకు వెళ్లి గంగ స్నానం చేయడానికి ఎన్నో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని,సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో,ప్రైవేట్ వాహనాల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని,ప్రయాణం లో ఇబ్బందులకు గురితున్నామని మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. మంథని ఓడేడు నుండి కాల్వ శ్రీరాంపూర్, మొట్లపల్లి,కిష్టంపేట, మీర్జాం పెట,గుంపుల, తనుగుల, నాగంపేట బిజిగిరి షరీఫ్ మీదుగా జమ్మికుంట కు వెళు తుండదని,మళ్లీ సాయంత్రం ఓడేడుకు వచ్చి రాత్రి ఒడేడు గ్రామం లోనే బస చేసి మళ్లీ ఉదయాన్నే జమ్మికుంటకు బయలుదేరి వెళ్ళేది ఉదయాన్నే వెళ్లే ప్రయాణికులకు కొంత సౌకర్యంగా ఉండేది, కనుక స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,ఈ బస్సును మళ్ళీ పున ప్రారంభించాలని,తమ ఇబ్బందులు తొలగించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై కేంద్రం మౌనం

- టిఎంసి ఎంపి

టీ మీడియా, డిసెంబర్ 27, న్యూఢిల్లీ :

పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై ప్రధాని మోడీ ప్రభుత్వం మౌనం వహిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఒబ్రెయిన్ బుధవారం విమర్శించారు. ప్రధాని మోడీ హయాంలో పార్లమెంట్ చీకటి గది, అగాథంలా మారిందని ధ్వజమెత్తారు. 2001లో పార్లమెంటు దాడి తర్వాత, అప్పటి ప్రధాని మరియు హోం మంత్రి లోక్‌సభ మరియు రాజ్యసభలో ప్రకటనలు ఇచ్చారని అన్నారు. " పార్లమెంటు రికార్డుల ప్రకారం.. 2001 డిసెంబర్‌లో పార్లమెంటుపై దాడి జరిగిన తర్వాత ఉభయసభల్లో చర్చ జరిగింది. అప్పటి హోం మంత్రి ఎల్.కె. అద్వానీ సమాధానమివ్వగా, ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఉభయసభల్లోనూ జోక్యం చేసుకున్నారు" అని ఒబ్రెయిన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. 2023 పార్లమెంటు భద్రతా వైఫల్యంపై మోడీ ప్రభుత్వం మౌనం వహించిందని మండిపడ్డారు. హోంమంత్రి

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి

టీ మీడియా, డిసెంబర్ 27, దేవరకద్ర :

ఆటో బోల్తా పడి వ్యక్తి మఅతి చెందిన సంఘటన దేవరకద్ర మండల పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకద్ర నుండి కౌకుంట్ల మండలానికి వెళ్తున్న ఆటో కస్తూర్బా పాఠశాల హాస్టల్ దగ్గర ఆటో బోల్తా పడటంతో వెల్కిచర్ల గ్రామానికి చెందిన ముష్టి చెన్నప్ప(55) మృతి చెందాడు.అతని భార్య చెన్నమ్మ కు, కౌకుంట్ల మండలానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ సంజీవరెడ్డికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని మఅతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు దేవరకద్ర ఎస్ ఐ కే.వెంకటేష్ తెలిపారు.

రేషన్ కార్డుల దరఖాస్తులను దృష్టిలో ఉంచుకోవాలి

- ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబరు 27, వనపర్తి బ్యూరో :

ఈనెల 28 నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజా పాలన కార్యక్రమంలో తీసుకునే 6 గ్యారంటీల దరఖాస్తులతో పాటు అదనంగా రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకోవాలని, పార్టీల కతీతంగా దరఖాస్తుల స్వీకరణ జరగాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పై రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు ఎంపీలు జిల్లా పరిషత్ చైర్మన్లు, ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు ఆయన మాట్లాడారు.వనపర్తి నియోజకవర్గ పరిధిలో చాలావరకు రేషన్ కార్డుల సమస్య ఉందని 6 గ్యారంటీ దరఖాస్తుల తో పాటు మిగతా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులకు సైతం వీటితోపాటు దరఖాస్తుల స్వీకరణ జరిగితే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ గ్రామాల్లోని దరఖాస్తుల స్వీకరణ కేంద్రం వద్ద ఇతర సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సైతం తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చూడాలని, కౌంటర్ల వద్ద ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

రిటైర్డ్ ఐపిఎస్ ఇంటిని కాజేసేందుకు కుట్ర

- కటకటాలపాలైన సీనియర్ ఐపీఎస్ అధికారి

టీ మీడియా, డిసెంబర్ 27,.హైదరాబాద్:

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంటిని కాజేసేందుకు ప్రయత్నించి ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి కటకటాలపాలయ్యాడు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఫిర్యాదు మేరకు సీసీఎస్ పోలీసులు సీనియర్ ఐపీఎస్ అధికారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో జాయింట్ డైరెక్టర్గా పనిచేస్తున్న సీనియర్ ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్.. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి భన్వర్లాల్ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు.ఈ క్రమంలో ఐపీఎస్ నవీన్కుమార్ ఇల్లు ఖాళీచేయమన్నా లెక్కచేయడంలేదని, పైగా నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి తన ఇంటిని కాజేసేందుకు కుట్ర పన్నాడని రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్లాల్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో సీసీఎస్ పోలీసులు ఆయన అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే

- చింతకుంట విజయ రమణారావు

టీ మీడియా, డిసెంబర్ 27, పెద్దపల్లి బ్యూరో :

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్ లో ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు 46,05,336/- నలభై ఆరు లక్షల ఐదు వేల మూడు వందల ముప్పై ఆరు రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎదురు చూసే రోజులకు నూకలు చెల్లాయి

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, డిసెంబరు 27, వనపర్తి బ్యూరో :

ప్రభుత్వ పథకాల అమలు కోసం, వాటి నుంచి లబ్ధి పొందేందుకు ఎదురుచూసే రోజులకు నూకలు చెల్లాయని ఇకపై ప్రజల సమక్షంలోనే పథకాల అమలు కొనసాగుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు.బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం బలిద్వల్లి, కన్మనూర్, చిన్నమునుగల్చేడ్ గ్రామాలతో పాటు ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన పలువురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయన అడ్డాకుల మండలం తహసిల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే ప్రజాప్రతినిధుల ఇల్ల చుట్టూ, అధికారుల చుట్టూ నిరంతరాయంగా తిరిగేవారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అలాంటి రోజులకు నూకలు చెల్లాయని ప్రజా సమక్షంలోనే ప్రభుత్వ పథకాల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 28 నుంచి ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పాలన కార్యక్రమం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల తాసిల్దార్ ఘన్సీరామ్, ముసపెట్ మండల తాసిల్దార్ తోపాటు కన్మనూర్, బలీద్ పల్లి, చిన్నమునల్ చెడ్, మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏడు మంది వేటగాళ్లు అరెస్టు

- నాటు తుపాకులు, చరవాణిలు, కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం

టీ మీడియా, డిసెంబర్ 27, మహానంది:

మహానంది మండలం చలమ రేంజ్ పరిధిలోని గాజులపల్లె బీట్లో గల అంకాలమ్మ కుంట వద్ద వన్య ప్రాణులను వేటాడేందుకు ప్రయత్నిస్తున్న ఏడు మంది నిందుతులను అరెస్టు చేసినట్టు చలమా రేంజర్ ఆఫీసర్ ఈశ్వరయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సంధ్యాల జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్కుమార్ ఆదేశాల మేరకు వన్య ప్రాణులవేటలో 9 మంది వ్యక్తులు పాల్గొన్నారని, ఏడు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు వ్యక్తులు తప్పించుకున్నారని తెలిపారు. అదుపులోకి తీసుకున్న నిందుతులను తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ .భగవాన్ దాస్ తో వైద్య పరీక్షలు చేయించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుల నుంచి ఒక ద్విచక్ర వాహనం, రెండు నాటు తుపాకులు, రెండు గొడ్డళ్లు, మూడు కత్తులు, నాలుగు చరవాణిలు, ఆరు తుటా రవ్వలు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ నిందితులను పట్టుకోవడానికి అటవీ శాఖ మొబైల్ పార్టీ డిఆర్ఓ నాగేంద్ర నాయక్, ఎఫ్ ఎస్ ఓ విజయలక్ష్మి, చలమ రేంజ్ ఎఫ్ ఎస్ ఓ ఎల్లమ్మ, గార్డు మద్దిలేటి, కాశీం నాయక్ తో పాటు పలువురు సిబ్బంది స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరందరిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మరో ఇద్దరి కోసం గాలింపు కొనసాగుతుందన్నారు.

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత అధికారులదే

- అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే సార్థకత
- మంత్రి దామోదర రాజనర్సింహ

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

మహబూబ్ నగర్ : కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగమంతా సమాయాత్తం కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజా నర్సింహ, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజా నర్సింహ, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజా పాలనపై బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సముదాయ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో ప్రజా పాలన, ఆరు గ్యారెంటీల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఆరు గ్యారెంటీల అమలులో చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికను రూపొందించిందని, వాటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించేందుకు, దరఖాస్తులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతీ ప్రాంతానికి సంబంధిత శాఖల అధికారులు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలగకుండా దరఖాస్తులు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి దామోదర రాజానర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల రూపకల్పన, విధివిధానాలను ప్రభుత్వం రూపొందిస్తే వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత అధికారులపై ఉంటుందన్నారు. అంతిమ లబ్ధిదారులు ప్రజలేనని అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు. అందులో భాగంగానే కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీల అమలుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించిందన్నారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలు సంగటితమై కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆరు గ్యారంటీల అమలుకోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కారక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి దరఖాస్తు తీసుకోవాలని సోషల్ మీడియా, మీడియా, సినిమా థియేటర్లలో ప్రదర్శన, చాటింపు ద్వారా ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని పోలీస్ యంత్రాంగం కూడా ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలోని కొంతమంది అధికారులు తమ పనితీరును మార్చుకోవాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్య ధోరణిని వీడాలని మంత్రి జూపల్లి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలి

- స్పీకర్ ప్రసాద్ కుమార్

టీ మీడియా, డిసెంబర్ 27, వికారాబాద్ :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమంపై శాసనసభ సభాపతి వికారాబాద్ నియోజకవర్గస్థాయి అధికారులకు కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వారం రోజుల పాటు కొనసాగే ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో 5 పథకాలైన మహా లక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ వారం రోజుల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రజా పాలనకు దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా, సున్నితంగా వ్యవహరిస్తూ దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరే విధంగా అధికారులు పనిచేయాలని అదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ఆర్డీవో విజయ కుమారి, డీఎస్పీ నర్సింలు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

మతం వ్యక్తిగతం.. రాజకీయ దుర్వినియోగం కోసం కాదు

- కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్

టీ మీడియా, డిసెంబర్ 27, న్యూఢిల్లీ:

మతం వ్యక్తిగతమని, రాజకీయ దుర్వినియోగం కోసం కాదని కేరళకు చెందిన కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. జనవరి 22న అయోధ్యలోని రామమందిరంలో జరిగే విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తనను ఆహ్వానించలేదని ఆయన తెలిపారు. 'నేను మతాన్ని వ్యక్తిగత లక్షణంగా చూస్తా. రాజకీయ దుర్వినియోగం కోసం కాదు' అని ఎక్స్లో పోస్ట్ చేశారు. ఆలయాలు ప్రభుత్వ వ్యవహారం కాదన్న కాంగ్రెస్ పార్టీ నేత సామ్ పిట్రోడా వ్యాఖ్యలకు ఆయన మద్దతు పలికారు. కాగా, ఈ సందర్భంగా బీజేపీపై శశిథరూర్ మండిపడ్డారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రామ మందిరం కార్యక్రమం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలనుకునే వారి చేతుల్లో మీడియా ఆడుతోందంటూ గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ప్రజా సంక్షేమం, జాతీయ భద్రత వంటి అంశాలను మీడియా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

ఎంపీ బరిలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన అధిష్టానం..

టీ మీడియా, డిసెంబర్ 27,.పెద్దపల్లి బ్యూరో :

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల పై దృష్టి సారిస్తున్నాయి రాజకీయ పార్టీలు. ఈ నేపథ్యంలో ఆశావాహులు కూడా అధిష్టానం ఆశీర్వాదం కోసం విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.. ఎంపీగా పోటీ చేయడానికి రెడీ అంటున్నారు. పెద్దపల్లి పార్లమెంట్?లో టికెట్ కోసం తీవ్రంగా పోటీ ఉన్నా.. ఈశ్వర్?కి టికెట్ ఇచ్చేందుకు అధిష్టానం మొగ్గు చూపుతుంది. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గతంలో ఇక్కడ ఎంపీగా పోటీ చేసి గెలిచిన బాల్క సుమన్ ఎంపీ టికెట్?ను ఆశించే అవకాశాలు ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ అధిష్టానం కొప్పుల ఈశ్వర్ వైపే మొగ్గు చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో జిల్లా మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ కు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో బలమైన పరిచయాలు ఉన్నాయి. అలాగే స్వతహాగా సింగరేణి కార్మికుడు కావడంతో కార్మికుల నుంచి కూడా ఈశ్వర్?కు ఆదరణ లభించే అవకాశాలు ఉంటాయని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం కొప్పుల ఈశ్వర్ కే ఎంపీ టికెట్?ను కేటాయించే అవకాశాలు అధికంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొప్పుల ఈశ్వర్ కూడా ఎంపీగా పోటీ చేసేందుకు సుముఖంగా ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ టికెట్ దాదాపుగా ఈశ్వర్?కే ఖరారు అయ్యే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. పెద్దపల్లి నియోజకవర్గంలో 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో.. బీఆర్ఎస్ ఇక్కడ బలమైన అభ్యర్థి కోసం ప్రయత్నాలు చేస్తుంది. ఈ నియోజకవర్గంలో సింగరేణి కార్మికులు అధికంగా ఉంటారు. గెలుపు, ఓటములపై తీవ్రంగా ప్రభావం చూపుతారు. ఈశ్వర్.. గతంలో సింగరేణి కార్మికుడు కావడంతో పాటు.. ఈ నియోజకవర్గంలో మంచి పట్టు ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో.. ఈశ్వర్ ధర్మపురి అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓడి పోయారు. ఎంపీకి పోటీ చేస్తున్నట్లు.. తన క్యాడర్?కు సంకేతలు ఇస్తున్నారు. మొత్తానికి ఇప్పుడు లోక్ సభ ఎన్నికల హడావిడి మొదలైంది.

ఇంచార్జీల మార్పులపై సీఎం జగన్ కసరత్తు

- ఎమ్మెల్యే గోపిరెడ్డి వ్యతిరేక వర్గం ఆందోళన

టీ మీడియా, డిసెంబర్ 27, తాడేపల్లి :

తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి పలువురు ఎమ్మెల్యేలకు పిలుపు రావడంతో నియోజకవర్గాల్లో ఇన్ చార్జీల మార్పుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగుతుంది. ఇప్పటికే సీఎం క్యాంపు కార్యాలయానికి ఎమ్మెల్యేలు కరణం ధర్మ శ్రీ, గొల్ల బాబూరావు, బియ్యపు మధుసూధన్, కదిరి, పెనుగొండ, రాజాం ఎమ్మెల్యేలు క్యూ కట్టారు. వైఎస్ఆర్సీపీ కార్యాలయం ముందు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి వ్యతిరేక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎమ్మెల్యే వద్దు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రకాశం జిల్లా నేతలకు బుజ్జగింపుల పర్వం కొనసాగుతుంది. జిల్లా నేతలు, పలువురు కొత్త, పాత ఇంఛార్జ్ లతో సైతం విజయసాయిరెడ్డి సమావేశం అయ్యారు. సమన్వయం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి గొడవలు మామూలే అంటున్న పార్టీ పెద్దలు తెలిపారు. ఆ మాత్రం పోటీ, ఆందోళనలు లేకపోతే పార్టీ ఎత్తిపోయినట్లు అని కీలక సజ్జల రామకఅష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.సీఎం కార్యాలయానికి వచ్చిన విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఏలూరు జిల్లా దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, మంత్రి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారు. ఇక, సీటు మార్పు విషయంపై ముఖ్య నేతలు, సీఎంఓ అధికారి ధనుంజయరెడ్డిని ఎమ్మెల్యేలు కలుస్తున్నారు. మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని పలువురు ఎమ్మెల్యేలు కోరుతున్నారు. ఎమ్మెల్యేల గ్రాఫ్ వివరించి, సీట్ల మార్పుపై వారితో వైసీపీ ముఖ్య నేతలు చర్చిస్తున్నారు.

పెళ్లికి పసుపు కుంకుమతో పాటు రూ.ఐదువేల అందజేత

- జనసేన పార్టీ

టీ మీడియా, డిసెంబర్ 27, మహానంది:

మహానంది మండలం ఆర్ ఎస్ గాజులపల్లి గ్రామమంలో ఆడ బిడ్డ పెళ్లికి జనసేన పార్టీ తరుపున పసుపు కుంకుమతో పాటు, పెళ్లి కర్చుల కోసం ఆ పేద కుటుంభానికి రూ. 5000 రూపాయలు బుధవారం జనసేన నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబానికి పసుపు కుంకుమతో పాటు, పెళ్లి కర్చులకోసం ఐదు వేల రూపాయలు జనసేనపార్టీ తరుపున అందజేయడం జరిగిందన్నారు.తోటి జనసైనికులు సహాయ, సహకారాలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ బాబు, మల్లికార్జున, చిన్న కులాయి,నరసయ్య, చెన్నకేశవులు. శ్రీనివాసులు, మణి గౌడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిది

- ఎస్పీ రక్షిత కె మూర్తి

టీ మీడియా, డిసెంబర్ 27, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా ఏ హెచ్ టి యూ (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము), షి టీమ్ యస్ ఐ వనపర్తి జిల్లా వారు వనపర్తి జిల్లా ఆత్మకూరు టౌన్ లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో, జిల్లా ప్రజపరిషత్ హై స్కూల్ ములమల్ల గ్రామము లో షి టీమ్ ఏ హెచ్ టి యూ యొక్క కార్యకలాపాలు, ఈవ్-టీసింగ్ గురించి, మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, మహిళా రక్షణ, సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ హెచ్ టి యూ ఇంఛార్జి ఎస్ ఐ అంజద్ షి టీమ్ యస్ ఐ ఇందిరా మాట్లాడుతూ షీ టీం అంటే ఏమిటి? ఇది ఎలా పని చేస్తుంది? షి టీం ను ఎలా సంప్రదించాలి, యు టీజింగ్, హ్యూమన్ ట్రాఫిక్ కింగ్, ఉమెన్ హెల్ప్ డెస్క్ లు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం,బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉంది మీ సమాచారాన్ని రక్షించండి సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా ట్రాప్ చేస్తున్నారో మీ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దు సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన రక్షణ, భద్రత కొలత ల గురించి చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేసి వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయాలని అని తెలిపినారు. అదేవిధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని, 14 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని, అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని, బాలలు ఎవరైన తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని తెలిపారు. బాల్యం ఎంతో మధురమైనదని పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలంటే బాల్యం ఎంతో ముఖ్యమైనదని అట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి పౌరుని పై ఉన్నదని అన్నారు. అలాగే మహిళలను ఉద్దేప్పించి తెలుపుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్ 100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏ హెచ్ టి యూ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆకతాయిలు వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చు. ఫిర్యాదును అందుకున్న వెంటనే ఏ హెచ్ టి యూ పోలీసులు బాధిత మహ